SHRI. D.U. Dongare Court
5th joint Civil Judge Senior Division Pune, Maharashtra

Public Notice
Civil M.A. No.1636/2021
EXH.16

Mrs.Rama Ravindranath Palavalli & Others ... Applicant
V/s.
NIL: Opponent

Notice is hereby given that the applicant above named has filed application under Section 2 of the **Bombay Regulation Act 1827 for grant of Heirship Certificate of late Gogula Kameswari died on 6/9/2016.**
Any person/s having obejection to the said application is hereby called upon to appear before this Court in person or through his pleader on given **date i.e. 26/3/2024 at 11.00 am.**
Given under my hands and seal on this 01st day of February 2024.

By Oder
Signature/-
Superintendent,
Civil Court, Senior Division, Pune

సైబర్‌నేరాల కట్టడికి కసరత్తు

8 వేల బ్యాంకు ఖాతాలను విశ్లేషిస్తున్న సిటీ పోలీస్

నాలుగు రాష్ట్రాల నుంచే ఎక్కువ ఖాతాలు

సిటీబ్యూరో, ఫిబ్రవరి 14 (నమస్తే తెలంగాణ): సైబర్‌నేరాలను అరికట్టే అంశంపై హైదరాబాద్ సైబర్‌క్రైమ్ విభాగం విశ్లేషణ మొదలుపెట్టింది. ఈ అధ్యయన నివేదికను రాష్ట్ర సైబర్ క్రైమ్ బ్యూరో ద్వారా కేంద్రానికి పంపించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో 2023లో జరిగిన సైబర్ నేరాలు, ఆర్థిక పరమైన సైబర్ నేరాలకు సంబంధించిన కేసులను విశ్లేషించి.. అందులో 8 వేల బ్యాంకు ఖాతాలను సేకరించారు. ఆయా ఖాతాల్లో సగానికి పైగా కరెంట్ అకౌంట్స్ ఉన్నాయి. ఈ ఖాతాలు తెరిచిన తరువాత ఎన్ని రోజులకు ఆయా ఖాతాల్లో డబ్బు డిపాజిట్ చేశారు.. ఆ డబ్బు ఎప్పుడు డ్రా చేశారు.. అనే కోణంలో అధ్యయనం చేశారు. అందులో కరెంట్ ఖాతాల్లో మొదటిసారి రూ. 5 లక్షల కంటె ఎక్కువగా డ్రా చేసేందుకు వీలు లేకుండా చూడాలని సైబర్‌క్రైమ్ పోలీసులు సూచిస్తున్నారు. ఎక్కువగా ఈ ఖాతాలు గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్ర, కేరళల నుంచి ఉండగా.. అందులో ప్రైవేట్ బ్యాంకులే ఎక్కువగా ఉన్నాయని గుర్తించారు. ఏ బ్రాంచ్‌లో.. ఏ అధికారి ద్వారా ఖాతాలు ఓపెన్ అయ్యాయి.. అనే అంశంపై కూడా విశ్లేషించారు. అలా ఓపెన్ చేసిన అధికారి ఎవరు, వారిపై చర్యలు తీసుకున్నారా..? లేదా..? అనే విషయాలపై ఆరా తీస్తున్నారు. ఈ అంశంపై ఇప్పటికే ప్రత్యేక పోలీసు బృందాలు రంగంలోకి దిగాయి. ఉన్నతాధికారుల సూచనల మేరకు ఆయా రాష్ట్రాల్లో నిఘా పెట్టారు. బ్యాంకు ఖాతాలు ఎక్కువగా ఉండే రాష్ట్రాల్లో నిరంతరం ఈ నిఘా కొనసాగుతోంది. ఆయా రాష్ట్రాల్లో ఉన్న ప్రత్యేక బృందాలు గుర్తించిన ఖాతాలను ఫ్రీజ్ చేసి, నిందితులను పట్టుకునేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇదిలా ఉండగా.. ఇటీవల పార్ట్‌టైమ్ జాబ్ పేరుతో జరుగుతున్న ఇన్వెస్ట్‌మెంట్ మోసాలను కట్టడి చేసేందుకు పోలీసులు అవగాహన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థులు, యువత, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు అవగాహన కల్పించనున్నారు. పార్ట్‌టైమ్ ఉద్యోగం పేరుతో జరుగుతున్న మోసాలను అరికట్టేందుకు చేపట్టిన ప్రత్యేక కార్యాచరణలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలను కూడా చేపడుతున్నారు.

పాస్‌పోర్ట్ డెలివరీ పేరుతో సైబర్ మోసం

బంజారాహిల్స్, ఫిబ్రవరి 14: పాస్‌పోర్టు డెలివరీ మెసేజ్ పేరుతో ఓ వ్యక్తికి కాల్ చేసి బురిడీ కొట్టించిన సైబర్ నేరగాళ్లపై బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నం. 2లోని ఇందిరా నగర్‌లో నివాసముంటున్న అనంత పల్లి పురుకాంత్ మూడునెలల కిందట పాస్‌పోర్ట్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. కాగా, పదిరోజుల కిందట అతడికి గుర్తు తెలియని వ్యక్తి ఫోన్‌చేసి.. తాము ఇండియా పోస్ట్ నుంచి కాల్ చేస్తున్నాం.. మీ పాస్‌పోర్ట్ డెలివరీకి సిద్ధంగా ఉన్నది.. అని చెప్పారు. అయితే, బాధితుడు తాను ఇంట్లో లేనని చెప్పడంతో.. తాము పంపించే లింక్‌కు రూ.2 రూపాయలు పంపిస్తే పాస్‌పోర్ట్ ఇంటికి పంపిస్తామని నమ్మబలికారు. దీంతో వారు పంపించిన లింక్‌ను ఓపెన్ చేసిన బాధితుడు రూ.2 పంపించాడు. కాగా.. మరుసటి రోజు పోస్ట్ ఆఫీసుకు వెళ్లి పాస్‌పోర్ట్ తీసుకున్న వెంటనే.. అతడి యూనియన్ బ్యాంక్ అకౌంట్ నుంచి రూ.99 వేలు డ్రా అయినట్లు మెసేజీలు వచ్చాయి. దీంతో ఆందోళనకు గురైన బాధితుడు యూనియన్ బ్యాంకుకు వెళ్లి వాకబు చేయగా.. అతడి అకౌంట్ హ్యాక్ అయినట్లు తేలింది. దీంతో సైబర్ క్రైమ్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు బుధవారం బంజారాహిల్స్ పోలీసులకు కూడా ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

రౌడీషీటర్ జిలానీ కోసం ముమ్మర గాలింపు

'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన

సిటీబ్యూరో, ఫిబ్రవరి 14 (నమస్తే తెలంగాణ): హత్య ఘటనలో పాల్గొన్న ఒక రౌడీషీటర్ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. అయితే, ఘటన జరిగిన తర్వాత దర్యాప్తు అధికారులు రౌడీషీటర్ అంశాన్ని ఎక్కడ ప్రస్తావించలేదు. దీంతో హత్య కేసులో పోలీసులెందుకిలా..? అంటూ జూబ్లీహిల్స్ పోలీసుల దాగుడుమూతలు 'శీర్షిక'తో 'నమస్తే తెలంగాణ'లో వచ్చిన కథనంపై పోలీసులు స్పందించారు. రౌడీషీటర్ జిలానీ ఎక్కడున్నా వదిలేది లేదని, దర్యాప్తు మరింత లోతుగా జరుగుతుందని పోలీసులు వెల్లడించారు. రౌడీషీటర్ జిలానీని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన పుట్టా రాము హత్య కేసులో 8 మంది నిందితులను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ హత్యలో బోరబండకు చెందిన రౌడీషీటర్ జిలానీ పాత్ర ఉన్నట్లు సీసీ కెమెరాల ద్వారా పోలీసులు గుర్తించారు. జిలానీ గతంలో చేసిన హత్యలు, హత్యా యత్నాలు, మరణాయుధాలకు సంబంధించిన కేసులపై కూడా ఆరా తీస్తున్నారు. జిలానీతో పాటు మరికొందరిని కూడా ఈ కేసులో అరెస్ట్ చేయనున్నారు. కాగా, ఈ హత్య అమ్మాయి విషయంలో ఏర్పడ్డ తగాదా, పాత పగల నేపథ్యంలోనే జరిగినట్లు పోలీసులు గుర్తించారు. కాగా, మృతుడు రాముకు.. రౌడీషీటర్ జిలానీకి ఆర్థిక లావాదేవీలు, రియల్ ఎస్టేట్ వ్యాపారాలేమైనా ఉన్నాయా..? వాటి విషయంలో ఏమైనా వివాదాలు ఉన్నాయా.. అనే అంశాలను కూడా పరిగణలోకి తీసుకొని తాజాగా ఆరా తీస్తున్నారు. ఇదిలాఉండగా.. బుధవారం అర్ధరాత్రి సమయంలో రౌడీషీటర్ జిలానీతో పాటు మరో ముగ్గురిని జూబ్లీహిల్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

ఆయుర్వేద వైద్యం పేరిట మరో మోసం

రూ.3.50 లక్షలు వసూలు చేసి పరార్

వరుసగా వెలుగు చూస్తున్న మోసాలు

వెంగళరావునగర్, ఫిబ్రవరి 14 : ఆంగ్ల వైద్యంతో నయం కానిది.. ఆయుర్వేద వైద్యంతో నయం చేస్తామంటూ నమ్మించి మోసం చేసి రూ.3.50 లక్షలు వసూలు చేసి పరారయ్యాడు మోసగాడు. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.. మోతీనగర్ అవంతీ నగర్‌లో నివాసముండే వాసా ఛాయాదేవి తీవ్ర వెన్నునొప్పితో బాధపడుతుండేవారు. 20 ఏళ్ల కిందట జరిగిన ఓ ప్రమాదంలో ఆమె వెన్నుముకకు గాయమైంది. అప్పటి నుంచి ఆమె లేచి నిలబడలేని పరిస్థితి. రెండేళ్ల కిందట ఓ గుర్తు తెలియని వ్యక్తి ఆమె ఇంటి వద్దకు వచ్చాడు. అతడు ఆయుర్వేద వైద్యుడిగా పరిచయం చేసుకొని.. పేరు ఆనంద్ అని చెప్పాడు. వెంగళరావునగర్‌లోని ధన్వంతరి ఆయుర్వేద సెంటర్ తనదేనని చెప్పాడు. ఆయుర్వేద వైద్య విధానంతో తిరిగి నడిచేలా చేస్తానని ఆమెను నమ్మించాడు. ఆయుర్వేద వైద్యానికి స్వర్ణభస్మం కావాల్సి ఉంటుందని, 3 తులాల బంగారం ఇవ్వాలని కోరారు. దీంతో ఆమె రూ.1.70 లక్షల చెక్ ఇచ్చింది. హిరాయుక్త రస్ ఔషధం తయారు చేయడానికి డబ్బు కావాలంటూ.. పలు దఫాలుగా ఆమె వద్ద నుంచి మొత్తం రూ.3.50 లక్షలు వసూలు చేశాడు. అతడు ఇచ్చిన ఔషధాన్ని వాడిన తర్వాత కూడా ఎలాంటి ప్రయోజనం లేకపోగా.. కాళ్ల నొప్పులు ఆమెకు అధికమయ్యాయి. కొద్ది రోజుల తర్వాత అతడి ఇల్లు ఖాళీ చేసి.. ధన్వంతరి ఆయుర్వేదిక్ సెంటర్ బోర్డ్ తిప్పేసి ఉడాయించాడు. చివరికి తాను మోసపోయానని గ్రహించిన బాధితురాలు మంగళవారం మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

కవాడిగూడ, ఫిబ్రవరి 14: అనారోగ్యంతో బాధపడుతున్న ఇంటర్ విద్యార్థి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన దోమలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. దోమలగూడ తాళ్లబస్తీలో నివాసముంటున్న ఎస్. నిఖిత(17) నారాయణగూడలోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నది. కొద్ది నెలలుగా ఆమె అనారోగ్యంతో బాధపడుతోంది. మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆమె ఇంటి కిటికీ గ్రిల్స్‌కు చున్నీతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. కొద్దిసేపటి తరువాత ఇంటికి వచ్చిన కుటుంబ సభ్యులు.. తలుపులు మూసి ఉండటంతో స్థానికుల సహాయంతో తలుపులు తీసి చూడగా.. నిఖిత ఉరేసుకొని కనిపించింది. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా ఎస్ఐ సాయికృష్ణ ఘటనా స్థలానికి చేరుకొని నిఖితను వెంటనే దవాఖానకు తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. పోస్ట్‌మార్టం అనంతరం నిఖిత మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

ఉరేసుకొని..

శామీర్‌పేట, ఫిబ్రవరి 14 : కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకున్నాడు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన సుమేశ్ (24) లక్ష్మాపూర్ గ్రామంలో స్నేహితులతో కలిసి నివాసముంటూ.. ఐక్రీమ్ బండిపై పనిచేస్తున్నాడు. కాగా, గత కొన్ని రోజులుగా కుటుంబంలో గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో బుధవారం ఫోన్ మాట్లాడుకుంటూ.. తిమ్మాపూర్ వైపు వచ్చిన సుమేశ్ తన ఫోన్ పగులగొట్టి.. ఫారెస్ట్ వద్ద చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. స్నేహితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు.

అత్తాపూర్‌లో హమాలీ..

బండ్లగూడ, ఫిబ్రవరి 14: కుటుంబ కలహాలతో ఓ హమాలీ ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అత్తాపూర్ పోలీసు ఇన్‌స్పెక్టర్ పులియాదగిరి కథనం ప్రకారం.. మారుతీనగర్ నంది ముసలిగూడ ప్రాంతానికి చెందిన శివశంకర్ (33) బేగంబజార్‌లో హమాలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కొంతకాలంగా కుటుంబ కలహాలతో బాధపడుతున్నాడు. మంగళవారం సాయంత్రం అతడు మద్యం మత్తులో ఇంటికి వచ్చాడు. ఆ సమయంలో అతడి భార్య తల్లి వద్దకు వెళ్లింది. రాత్రి ఇంట్లో లైట్లు వేయకపోవడంతో ఇరుగుపొరుగు వారు గమనించి అతడి భార్యకు ఫోన్‌చేసి విషయం తెలిపారు. దీంతో ఆమె ఇంటికి వచ్చి చూడగా.. అతడు ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బుధవారం పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

అంబర్‌పేటలో ఆత్మహత్య

గోల్నాక, ఫిబ్రవరి 14: అంబర్‌పేటలో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇన్‌స్పెక్టర్ డి.అశోక్ కథనం ప్రకారం.. గోల్నాకకు చెందిన దేవీదాస్ సోపాన్ (34) కాచిగూడ రైల్వే స్టేషన్ సమీపంలో టీ విక్రయిస్తూ జీవనోపాధి పొందుతున్నాడు. అతడికి భార్యా, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. ఇదిలా ఉండగా.. మంగళవారం రాత్రి అతడు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

సవరణ..

ఈ నెల 5వ తేదీన కూకట్‌పల్లి వై జంక్షన్‌లోని శ్రీకుమరన్ ది చెన్నై సిల్క్స్ భవనం పైనుంచి దూకి మూసాపేట నివాసి రమణమ్మ (45) ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఈ కేసును కూకట్‌పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే, ఈ ఘటనపై 'నమస్తే తెలంగాణ దినపత్రిక'లో 'ది చెన్నై షాపింగ్ మాల్' అని పొరపాటున పేరు ప్రచురితమైంది. ఈ పొరపాటుకు చింతిస్తున్నాం. పాఠకులు గమనించగలరు. – ఎడిటర్

మోకిల ఠాణా పరిధిలో 144 సెక్షన్

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

సీపీ అవినాశ్ మహంతి

సిటీబ్యూరో, ఫిబ్రవరి 14 (నమస్తే తెలంగాణ): జన్వాడ ఘటన నేపథ్యంలో.. మోకిల పోలీసు స్టేషన్ పరిధిలో 144 సెక్షన్ విధిస్తూ బుధవారం రాత్రి సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవినాశ్ మహంతి ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం రాత్రి రోడ్డు విస్తరణ విషయమై రెండు వర్గాల మధ్య తలెత్తిన వివాదం అల్లర్లకు దారి తీయడంతో కొంత మంది గాయపడ్డారని, ఆస్తినష్టం కూడా జరిగిందని సీపీ తెలిపారు. ఈ మేరకు విచారణ జరిపి పలువురిపై కేసులు నమోదు చేశామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం ఏర్పడకుండా ముందుజాగ్రత్త చర్యగా మోకిల పోలీసు స్టేషన్ పరిధిలో బుధవారం రాత్రి 12 గంటల నుంచి ఈ నెల 21వ తేదీ రాత్రి 11 గంటల వరకు 144 సెక్షన్ విధిస్తున్నట్లు ఆదేశాల్లో పేర్కొన్నారు. ఈ క్రమంలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది ఒక చోట గుమిగూడటం, ర్యాలీలు, నిరసనలు, ధర్నాలు చేయడం నిషేధమన్నారు. స్థానికేతరులను 144 సెక్షన్ అమలులో ఉన్న ప్రాంతంలోకి అనుమతించరాదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైన కఠిన చర్యలు తప్పవని సీపీ హెచ్చరించారు.

హత్యకేసులో భర్తకు జీవితఖైదు

నాంపల్లి కోర్టులు/చిక్కడపల్లి, ఫిబ్రవరి 14 (నమస్తే తెలంగాణ): చిక్కడపల్లి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన ఓ హత్యకేసులో భర్త బాలకృష్ణకు జీవితఖైదు విధిస్తూ 3వ అదనపు జిల్లా కోర్టు జడ్జి జె.కవిత బుధవారం తీర్పు వెల్లడించారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ అల్లూరి రాంరెడ్డి కథనం ప్రకారం.. నిందితుడు పెద్దల సమక్షంలో 2004లో రజినిని పెండ్లి చేసుకున్నాడు. కొద్ది రోజుల తర్వాత అతడు వివాహేతర సంబంధాలపై మోజు పెంచుకున్నాడు. వేరే మహిళను పెండ్లి చేసుకోవాలనే ఉద్దేశంతో భార్య రజినితో తరచూ గొడవ పడేవాడు. భార్యను కడతేర్చాలని నిశ్చయించుకుని అర్ధరాత్రి సమయంలో కత్తితో అతి కిరాతకంగా మెడపై పొడిచి హత మార్చాడు. 2013లో చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు.. వాంగ్మూలాలను కోర్టులో నమోదు చేశారు. 2016 నుంచి కోర్టులో సుదీర్ఘ విచారణ జరిగింది. నేరం రుజువు కావడంతో బాలకృష్ణకు జీవితఖైదు విధించారు.

దొంగతనం కేసులో ముగ్గురు రిమాండ్

కాచిగూడ, ఫిబ్రవరి 14: రైళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురిని కాచిగూడ రైల్వే పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప కథనం ప్రకారం.. తలాబ్‌కట్టకు చెందిన షేక్ సోహెల్ (23), సయ్యద్ ఇస్మాయిల్(24), ఇమ్లిబన్‌కు చెందిన మహ్మద్ ఖాసిబ్ (21) రైళ్లల్లో ప్రయాణిస్తూ.. ప్రయాణిలను కర్రలతో కొడుతూ దొంగతనాలు చేస్తున్నారు. రెండు రోజుల కిందట ఉందానగర్ రైల్వేస్టేషన్‌లో ఓ ప్రయాణికుడిని కర్రతో కొట్టి.. సెల్‌ఫోన్‌ను లాక్కొని పారిపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు రైల్వే పోలీసులు సీసీ పూటేజీల ద్వారా ముగ్గురు యువకులను గుర్తించి అరెస్టు చేశారు. వారి నుంచి సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.

సైబరాబాద్ స్పెషల్ బ్రాంచ్ డీసీపీగా సాయిశ్రీ బుధవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో రాచకొండ, హైదరాబాద్‌లోని ఈస్ట్ జోన్‌లో డీసీపీగా విధులు నిర్వర్తించిన సాయిశ్రీ.. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జరిగిన బదిలీల్లో భాగంగా సైబరాబాద్‌కు బదిలీ అయ్యారు.

యూసుఫ్‌గూడ ప్రథమ పటాలంలో కమాండెంట్ పి.మురళీకృష్ణ ఆధ్వర్యంలో అమృత విశ్వ విద్యాపీఠం సౌజన్యంతో నిర్వహించిన మిత్ర షేర్ అండ్ షైన్ 2వ బ్యాచ్ వాలిడేషన్ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ స్పెషల్ పోలీస్ (టీఎస్ఎస్పీ) అడిషనల్ డైరెక్టర్ జనరల్ స్వాతి లక్రా, డీఐజీ సిద్ధిఖీ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ నరేందర్ సింగ్, ఇతర అధికారులు, ఏపీవీ పీఠం సభ్యులు పాల్గొన్నారు. - జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 14

CITY POLICE COOPERATIVE CREDIT SOCIETY
Ltd., (Regd.No.TA-570)1st Floor, O/o.Dy. Commissioner of Police, Central Zone, Basheer Bagh, Hyderabad

ELECTION NOTICE

Elections to the posts of (10) Managing Committee Members of the Society to be held on 29-02-2024.

S.No.	Programme	Date	Time	Venue
1	Filing of Nominations	19-02-2024 20-02-2024 21-02-2024	11 AM to 3.00PM	Deputy Registrar/Audit Officer, O/o. District Cooperative Officer, Hyderabad, 5th Floor, Gruhakalpa Building, Nampally, Hyderabad.
2	Scrutiny of Nominations	22-02-2024	11 AM onwards	
3	Withdrawal of Nominations	23-02-2024	Up to 5 PM	
4	Date of Poll	29-02-2024	08 AM to 4 PM	(1) TS Police Intigrated Command & Control Center, Rd.No.12, Banjarahills, Hyderabad. (2) Goshamahal Police Stadium, Hyderabad

For Further Details Contact the Under Signed
Hyderabad, Date: 14-02-2024
Sd/- K.Shriram (K. Sriramulu), Deputy Registrar/Election Officer
Mobile No. 9440493950.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BORE WELLS

★ శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్: 4 1/2 - 800 Fts., 6 1/2 - 2000 Fts., రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్. సంప్ర: శ్రీనివాస్‌రెడ్డి, ఫోన్: 9000193999, 90002 93999. NT-313891

WATER PROOFING

★ SRINIVAS WATER PROOFING: Specialist in Walls & Slab Crack Filling, Slab Water Tank Leakage, Old & New Bathrooms, Cellar Pressure Grouting. Warranty for 5 years. We also do Plumbing & Painting Works. Ph: 9912802431. NT-319706

PACKERS & MOVERS

★ Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-319663

PEST CONTROL

★ చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-319375

GOLD FINANCE

★ మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319697

FINANCIAL SERVICES

★ ఫైనాన్షియల్ సర్వీస్ మీ యొక్క కొత్త & పాత JCB, కార్, లారీలు, హిటాచి, బోర్‌వెల్ వాహనములకు లోన్స్ & ఇన్సూరెన్స్ చేయించబడును. 9848797778 / 9676795571. NT-311522

OLD AGE HOME

★ మీన్స్ వృద్ధుల సేవా సంస్థ నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్య, భోజనం, వసతి. ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036, 9700006699. NT-319830

TOURS & TRAVELS

★ మహాదేవ టూర్స్: ప్రతినెల కాశీ యాత్ర, 12/05, 23/05 - చార్‌ధామ్; ★02/07 - అమరనాథ్; ★28/03, 25/04 - ముక్తినాథ్; ★11/04 - రామేశ్వరం; ★25/03 - కామాఖ్య @ 9908844377. NT-313883

TOURS & TRAVELS

★ 29/02 - రామేశ్వరం, అరుణాచలం 22 యా॥ 10 రో॥; ★16/03 - కాశీ, నేపాల్, ముక్తినాథ్; ★06/04 - కాశీలో 9 ని॥; ★27/04 - అష్ట వినాయకులు; ★09/05 - భువనేశ్వర్, కోణార్క్, కలకత్తా, గంగాసాగర్, కామాఖ్య; ★11/05 - ఆదికైలాస్, ఓం పార్వతీ యాత్ర 10 రో॥; ★20/07 - బద్రి, కేదార్. భాస్కరరావు, 9848486847. NT-311575

PLOT FOR SALE

★ 100 ఫీట్ల రోడ్ ఫేసింగ్‌తో HMDA & RERA వెంచర్ @ ఆదిభట్ల TCS, కొంగరకలాన్ పాక్స్‌కాన్, రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌కు దగ్గరలో విల్లా ప్లాట్లు కలవు. 9052096001. NT-319348

★ షాద్‌నగర్ టౌన్‌కి అతి సమీపంలో తక్షణ గృహ నిర్మాణానికి అనువైన DTCP/RERA (LP. 226/2023/H) వెంచర్‌లో అన్ని సదుపాయాలతో డైరెక్ట్ కంపెనీందు ప్లాట్లు గజం: 7,499/- & 9,999/-. ఫ్రీ విజిట్‌కై: 8897390163. NT-319813

★ ఘటకేసర్‌కి అతి దగ్గరలో మరియు AIIMS హాస్పిటల్ మధ్య HMDA Plots తక్కువ ధరకు కలవు. ఇప్పుడే ఇళ్లు కట్టుకోవచ్చు. కొన్ని Plots కలవు. 9704695889, 9505980640. NT-319713

★ షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలో గజం: 15,999/- వేలకే HMDA Approvedతో ఇల్లు కట్టుకోవడానికి రెడీగా ప్లాట్స్ కలవు. మార్కెటింగ్ టీం కావలెను. Ph: +91 9030591797. NT-319386

★ JB Serene City* (Phase-3) 267 Sq.yds. & Phase-4 Beside Club House 215 Sq.yds. Commercial & Sulthanpur (RCI Road), Balapur 120 Sq.yd. Plots Sale Call: 9700021777. NT-319839

★ షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో, 0% ఇంట్రెస్టుతో, 20 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, ఫ్రీ సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-319836

HMDA PLOTS

★ విజయవాడ హైవేని ఆనుకొని Choutuppal దగ్గరలో 50 Acres HMDA & RERA అప్రూవ్డ్ విల్లా ఓపెన్ ప్లాట్లు కలవు. స్పాట్ రిజి. ఆ॥డె॥ Bank Loan. Ph: 9989032598. NT-319702

LAND FOR SALE

★ అగ్రికల్చర్ ల్యాండ్ ఫర్ సేల్: 1 ఎకర @ బోనగిరి యాదాద్రి జిల్లా, నియర్ వివేరా హోటల్ ప్రక్కన. సంప్రదించండి: 9848031695, 6303237570. NT-313882

★ హైదరాబాద్ నుండి నర్సాపూర్ హైవేలో కౌడిపల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ ఫార్మ్ ల్యాండ్‌లో గజం కేవలం 3 వేలకే. స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడును. మార్కెటింగ్ టీం కావలెను. Ph: +91 9030591797. NT-311558

★ నారాయణఖేడ్ దగ్గరలో 1 గుంట భూమి 1.2 లక్షలకు, 5 గుంటలకు 5 లక్షలు మాత్రమే, 1 ఎకరానికి 19.9 లక్షలు భూమి అమ్మకానికి కలదు + మార్కెటింగ్ టీం కావలెను. Ph: 6304614531. NT-319385

HOUSE FOR SALE

★ HMDA Layout INDP Houses 167 Sq.yds. 72L, 1290 Sft. Ready to occupy, WGL H/W, Annojiguda, ORR Service Rd. to 500 Mters. at Ghanapur. 9348101666 / 9966066662. NT-313881

WANTED

★ Wanted Distributors, Partners & Associates for Hyd., India's most trusted 153 Year Old Company looking for Expansion across Hyd. for NRI, VRs, Retired, HW, NBFC, Banking, MLM. Ph: 7989807514 / 8143650396. NT-319837

★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899. NT-319437-All

WANTED TEACHERS

★ Wanted Teachers: Primary All Subjects Higher Biology, Physics, Chemistry, English, Social, Reputed School in Ramanthapur. We want Full Time Teachers. Ph: 8498088747 / 6300961342. NT-5778

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను

★ పంజాగుట్ట, హిమాయత్ నగర్‌లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & మాదాపూర్‌లో పని చేయుటకు ఆఫీస్ బాయ్ కావలెను. ESI, PF కలదు. SBN సెక్యూరిటీ సర్వీస్, పంజాగుట్ట. Ph: 8790888171 / 8686847284. NT-319438

టైలర్స్ & కట్టింగ్ మాస్టర్స్

★ యూనిఫామ్స్ స్టిచ్చింగ్ చేయుటకు అర్జెంటుగా "టైలర్స్" మరియు "కట్టింగ్ మాస్టర్స్" కావలెను. మంచి రేటు ఇవ్వబడును. CMK యూనిఫామ్స్, న్యూ మారుతినగర్, కొత్తపేట్. ఫోన్: 9346127174, 9393109500. NT-319360

MACHINE FOR SALE

★ బ్రాండెడ్ సుగర్ కేన్ జ్యూస్ మెషీన్ సేల్ అండర్ వారంట